ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

## విశాఖపట్నం

ఈ విపత్కర లాక్ డౌన్ పరిస్థితుల్లో విశాఖ జిల్లాలో యుటియఫ్‌గా 17 మండలాల (సెంటర్స్) పరిధిలో సామాజిక స్పృహ కలిగిన మన యుటియఫ్ జిల్లా వ్యాపితంగా ఉన్న కార్యకర్తలు ఇచ్చిన ఆర్థిక సహకారంతో 3000 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు మరియు ఆహార పదార్థాలు అందించడం జరిగింది అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో 600 మంది టీచర్లు ఆర్థిక సహాయం అందజేశారు. వారి అందరికీ హృదయపూర్వక ఉద్యమ అభి వందనాలు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొత్తం రూ. 5,10,543 లు ఈ సహాయక చర్యలకు వెచ్చించడం జరిగింది.

## భీమిలి



మొదటి గా భీమిలి మండల కార్యకర్తలు ఈ కార్యక్రమం మొదలు పెట్టారు. వారు రూ.47,700 లు వసూలు చేసి రెండు విడతలుగా మొత్తం 250 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగులకు కూడా వారు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అప్పలనాయుడు మరియు శ్రీను, జిల్లా కార్యదర్శి పైడిరాజు మరియు కోటి, ఈశ్వరరావు, కందివలస శ్రీను మరియు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాయకరావుపేట




పాయకరావుపేట మండల యూనిట్ సభ్యులు రూ. 56,000 లు వెచ్చించి 270 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. వీరిలో బెంగాల్ కు చెందిన వలస కార్మికులు కూడా ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా కార్యదర్శి రాజేష్, సీనియర్ నాయకులు కృష్ణంరాజు పాల్గొన్నారు.

## చోడవరం



చోడవరం పరిధిలో జిల్లా వ్యాపితంగా ఉన్న ఉపాధ్యాయులు ఇచ్చిన విరాళం రూ. 40,000 లతో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. చినబ్బాయ్ ఆధ్వర్యంలో చోడవరంలో 250 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రైనీ డిఎస్ పి కిరణ్ కుమార్ గారు మరియు సిఐ ఈశ్వరరావు గారు హాజరయ్యారు. మండల అధ్యక్షులు కె.కామరాజు, సీనియర్ నాయకులు జగ్గరావు, సత్యానంద్, సూర్య ప్రకాష్ లు పాల్గొన్నారు.

## బుచ్చయ్యపేట




బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాదిలో రెండు విడతలుగా 200 కుటుంబాలకు 23 వేల రూపాయలు ఖర్చు చేసి నిత్యావసర సరుకులు మరియు ఆహార ప్యాక్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. చినబ్బాయ్, చోడవరం యుటియఫ్ అధ్యక్షులు కె. కామరాజు మరియు మహిళా కమిటీ సభ్యులు జి. శాంతి దేవి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## పెందుర్తి

పెందుర్తి మండల నాయకులు సిహెచ్.సత్యం, ఆర్.ఉమాదేవి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్. నాగమణి ఆధ్వర్యంలో రూ. 7000 లతో 400 మంది పేద వారికి ఆహార పొట్లాలు మరియు టిఫిన్లు అందించడం జరిగింది.

### కే.కోటపాడు



కే.కోటపాడు మండల పరిధిలో పేదవారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలా రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయలతో 40 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది.

### ముంచుంగ్పుట్




ముంచుంగ్పుట్ మండల పరిధిలోని 30 పేద కుటుంబాలకు జిల్లా కార్యదర్శి నీలకంఠం గారి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది. మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

### నర్సీపట్నం



నర్సీపట్నం లో జిల్లా కార్యదర్శి చిట్టియ్య గారి ఆధ్వర్యంలో 8 వేల రూపాయలతో 30 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు కూరగాయల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి గాయత్రి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

### డుంబిరిగూడ




డుంబిరిగూడ మండల కార్యకర్తలు జిల్లా కార్యదర్శి రఘునాథ ఆధ్వర్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో 277 ఆదీవాసీల కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు.

### అరకు




అరకు మండల కార్యకర్తల ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు 5 వేల రూపాయలతో 25 కుటుంబాలకు ఆహార పదార్థాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘునాథ పాల్గొన్నారు.

### దేవరపల్లి



దేవరపల్లి ప్రాంతం లో రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో 12 వేల రూపాయలతో 28 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రకాష్బాబు పాల్గొన్నారు.

### రావికమతం



రావికమతం మండల కార్యకర్తల ఆధ్వర్యంలో 15 వేల రూపాయలతో 60 పేద కుటుంబాలకు కూరగాయల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి యం.శివశ్రీ, సీనియర్ నాయకులు జి.దాస్ నాయుడు, వి.వి.రమణ మూర్తి పాల్గొన్నారు.

## అనంతగిరి



అనంతగిరి మండల నాయకుల ఆధ్వర్యంలో 27 వేల రూపాయలు ఖర్చు చేసి 300 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు ఎస్.రామ్ బాబు పాల్గొన్నారు.

## గాజువాక



గాజువాక పరిధిలో రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో 13 వేల రూపాయలు ఖర్చు చేసి 30 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.

## విశాఖ సిటీ



విశాఖ సిటీ పరిధిలో జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు గారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల నుంచి సేకరించిన రూ. 87,765 లతో రెండు విడతలుగా 225 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్. నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్. నాగమణి, జిల్లా సహ అధ్యక్షులు వి. శ్రీలక్ష్మీ, జిల్లా కోశాధికారి ఎస్ కె. స్వామి, మహిళా కమిటీ సభ్యులు ఏ.సత్య కళ, జిల్లా కార్యదర్శి రామకృష్ణ మరియు జిల్లా ఆడిట్ కన్వీనర్ టి.ఆర్. అంబేద్కర్ పాల్గొన్నారు.

## అచ్యుతాపురం



అచ్యుతాపురం మండల నాయకుల ఆధ్వర్యంలో 60 వేల రూపాయలతో 400 కుటుంబాలకు రెండు విడతలుగా నిత్యావసర సరుకులు మరియు ఆహార పోట్లాల పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రాజు, ఎస్.నూకరాజు, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ సుభాషిని, జిల్లా సహ అధ్యక్షులు వి. శ్రీలక్ష్మీ, సీనియర్ నాయకులు జిఎస్ ప్రకాష్ పాల్గొన్నారు.

## నక్కపల్లి



నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రెండు విడతలుగా 300 మంది పేద ప్రజలకు మరియు హైవేలోని వలస కూలీలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు మరియు ఆహార ప్యాక్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్రావు గారూ, సత్యనారాయణ, నాయక్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ అప్పనల్ | రూ | 11,000.00 |